18–05–2020

అమరావతి

# కోవిడ్‌–19పై సీఎం శ్రీ వైయస్‌.జగన్‌ సమీక్ష

- అమరావతి:క్యాంపు కార్యాలయంలో కోవిడ్‌–19పై సీఎం శ్రీ వైయస్‌.జగన్‌ సమీక్ష
- డిప్యూటీ సీఎం ఆళ్లనాని, మంత్రి కన్నబాబు, సీఎస్‌ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్‌ చీఫ్‌ సెక్రటరీ జవహర్‌ రెడ్డి హాజరు.
- కోవిడ్ –19 పట్ల భయాందోళనలు పోవాలి: సీఎం
- వలస కార్మికులను ఆదుకునే విషయంలో అధికారులు బాగా పనిచేశారు:
- రాష్ట్రం గుండా నడిచివెళ్తున్నవారికి సహాయంగా నిలిచారు:
- యుద్ధప్రాతిపదికన తీసుకోవాల్సిన చర్యలన్నింటినీ తీసుకున్నారు:
- వీళ్లు మన ఓటర్లా? మన రాష్ట్ర ప్రజలా? అని ఆలోచన చేయడం సరికాదు:
- మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన సమయం ఇది:
- మానవత్వంతో వారిని ఆదుకోవాలి:
- కేంద్ర ప్రభుత్వం తాజాగా జారీచేసిన మార్గదర్శకాలపై సమావేశంలో చర్చ
- అంతర్‌ రాష్ట్ర సర్వీసులపై ఎలా నడపాలన్నదానిపై చర్చ
- హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై నగరాలనుంచి రావాలనుకుంటున్నవారికి బస్సులు నడపడంపై దృష్టి
- దశలవారీగా సర్వీసులు పెంచుకుంటూ వెళ్లాలని నిర్ణయం
- బస్టాండ్‌ నుంచి బస్టాండ్‌ వరకూ సర్వీసులు, మధ్యలో ఎక్కేందుకు అనుమతి లేదు

- బస్టాండులో ప్రయాణికులు దిగిన తర్వాత పరీక్షలు
- ఎక్కిన వ్యక్తికి సంబంధించి పూర్తి వివరాలు తీసుకోవాలని సీఎం ఆదేశం
- ఎక్కడ నుంచి బయల్దేరారు, ఎక్కడికి వెళ్తున్నారు అన్నదానిపై వివరాలు తీసుకోవాలి
- దీని వల్ల వ్యక్తి ట్రేసింగ్ సులభం అవుతుందన్న సీఎం
- రాష్ట్రంలో భౌతిక దూరం పాటిస్తూ బస్సు సర్వీసులు
- బస్సులో ప్రయాణించేవారు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి
- రాష్ట్రంలోకూడా బస్సు సర్వీసులు నడపాలని నిర్ణయం
- దీనిపై విధివిధానాలు తయారుచేయాలని నిర్ణయం
- సగం సీట్లు మాత్రమే నింపి బస్సు సర్వీసులు
- ప్రైవేటు బస్సులకూ అనుమతులు ఇవ్వాలని నిర్ణయం
- తప్పనిసరిగా భౌతిక దూరం పాటించాల్సిందే...
- వలస కార్మికుల తరలింపు పూర్తయిన తర్వాత బస్సు సర్వీసులు నడపాలని నిర్ణయం
- బస్సు సర్వీసులు ఎప్పటినుంచి అందుబాటులోకి వస్తాయన్న అంశంపై మూడు నాలుగు రోజులో తేదీ ప్రకటన
- ప్రజల భాగస్వామ్యంతో కరోనా నివారణ
- కారులో ముగ్గురు మాత్రమే ప్రయాణం
- బస్సులో 20 మందికే
- ప్రతి దుకాణంలో 5గురు మాత్రమే
- పెళ్లిళ్లు లాంటి కార్యక్రమాలకు 50 మందికే అనుమతి
- రెస్టారెంట్ల వద్ద టేక్ అవే కు అనుమతి

- టెక్ అవే సమయంలో భౌతిక దూరం పాటించాల్సిందే
- నైట్ కర్ఫ్యూ రాత్రి 7 గంటల నుంచి ఉదయం 5 గంటలవరకూ కొనసాగింపు
- అన్ని దుకాణాలూ ఉదయం 7 గంటలనుంచి రాత్రి 7 గంటలవరకూ తెరుచుకునేందుకు అనుమతి
- కోవిడ్ లక్షణాలు ఉన్నవారు తమకు తాము స్వచ్ఛందంగా ఆరోగ్యపరిస్థితులను తెలియజేయడంపై దృష్టిపెట్టాలన్న సీఎం
- ప్రజల్లో ఆందోళన, భయం తొలగిపోయేలా పెద్ద ఎత్తున్న ప్రచారం నిర్వహిస్తామన్న అధికారులు
- వార్డు క్లినిక్స్ ఏర్పాటుపై దృష్టిపెట్టాలని అధికారులకు సీఎం ఆదేశం
- స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలన్న సీఎం
- వచ్చే మార్చి నాటికి ఇవి పూర్తికావాలని సీఎం ఆదేశం
- విలేజ్, వార్డు క్లినిక్స్ ద్వారా ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు పూర్తి పరిష్కారం లభిస్తుందన్న సీఎం
- ప్రభుత్వ ఉద్యోగులంతా కార్యాలయాలకు హాజరయ్యేలా చూడాలని సమావేశంలో నిర్ణయం. ఈమేరకు ఆదేశాలు ఇవ్వనున్న అధికారులు